ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ డిసెంబరునెల 21-వ తేదీ, ఆదివారము

మనవైమానికశాఖపురోగమనం

త్రరిఫీదు విషయాలలో సేమి, పుల్లో గమున పథకాలను తయారుచేసుకుని, కొంత కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టటంవల్ల సేమి, గత సంవత్సరంలో మన నౌకాశాఖ ఒకఅడుగు ముందుకు వేయగలిగింది.

యితరులపహాయం అక్కర లేకుండా, మన నౌక స్వజనులతో నే, సముద్రాంతరాలలోనూ, తీరానా కూడా నిర్వహించగలగాలనే దృష్ట్యా సమగ్రమైన సాంకేతిక శిక్షణకు యేర్పాట్లు జరుగుతున్నాయ్; ఈ ఆదర్శాన్ని అందుకోవటానికిగాను మనం కావలసిన యేర్పాట్లన్నీ ఒక కొలిక్కి చేసుకుంటున్నాం ఈ కార్యక్రమంలో ప్రధానమైనది, ఈ సంవత్సరం, బ్రిటిష్ నౌకాశాఖనుండి, ఒక మూడు 'హంట్' తరగతి ఫ్రిగేట్ నౌకలు ఆర్జించుకు సేకరించగలిగాం ఇవి నావికులకు శిక్షణ నివ్వటానికిగాను తెప్పించుకుంటున్నాం. ఇవి మూడు సంవత్సరములపాటు మనదగ్గిర వుంటాయి; అవసరమైతే యీ ఆర్డర్ కంట్రాక్టును మరి కొంతకాలం పొడిగించుకునే ప్రయత్నాలు చేసుకోవచ్చు

నౌకాభివృద్ధి అందలమీద జరుగవలసినపని; కొన్ని కొత్త నౌకలు సంపాదించామంటే, వాటికి కావలసిన హంగులూ యేర్పాట్లూ చేసుకోవాలి. ఉదాహరణకు: ఐ. ఎన్. యస్. ఫిల్లీ నౌకను సేకరించాం, ముందు గనులను తుడిచివేసే ఫ్రిగేట్ నౌకలను సేకరించాం. అప్పుడు, వాటిని చాలనం చేయగల పిబ్బంది కావలసివచ్చింది. అంటే అలాంటివారిని తరిఫీదు చేసుకోవటానికి వచ్చింది: అంటే శిక్షణ కార్యక్రమానికి ప్రాధాన్యత వచ్చింది. దీంతో కొన్ని క్రొత్త శిక్షణ కేంద్రాలను స్థాపించటమే గాక, లోగడ వున్నవాటిని కూడా విస్తృత పరచుకున్నాం.

ఇలా క్రమాభివృద్ధి జరగటానికి ఒక అధ్యాయంతరం కనుపించింది. శిక్షణ కేంద్రాలకూ, నావికులు వుండటానికి శాశ్వత గృహవసతులు నిర్మించవలసి వచ్చింది. 1952 లో నిర్మాణాలు కొంతవరకు బాధించగలిగాం. జామ్‌నగర్, బొంబాయి కేంద్రాలలో ఇట్టి నిర్మాణాలను ప్రారంభించి త్వరితగతిని పని సాగించుకుంటున్నాం. కోచ్చిన్‌లో ప్రారంభమైన భవన నిర్మాణాలు యించుమించు పూర్తి అయినాయికూడా.

సముద్రంమీద జరుగుతున్న శిక్షణ యేర్పాట్లలో, పతాక నౌకతోపాటు, డెస్ట్రాయిర్లూ ఫ్రిగేట్ నౌకలు, మందుగుమలను నిర్మూలించే నౌకలు అన్నీ పాల్గొంటున్నాయ్. ఈ నౌకలమీద, యితర నావికులతోపాటు, నీలగిరి కేంద్రంలో, 'ఆఫిసర్' తరగతులలో శిక్షణ పొందుతున్న 115 మంది విద్యార్థులు కూడా పాల్గొంటున్నారు. తూర్పిండీస్ నౌకాశాఖకు చెందిన హెచ్. యం. యస్ లాక్‌గ్లెంఢూ అనే నౌక కూడా యీ శిక్షణ విన్యాసాలలో పాల్గొంటోంది భారత నౌకాశాఖకు చెందిన విమానాలు కూడా పాల్గొంటున్నాయ్.

ఇటీవల మన నౌకలు బ్రిటిష్, పాకిస్థాన్ నౌకలతో కలసి, సింహళానికి సుదూరంగా కొన్ని విన్యాసాలు జరిపినై ఈ విన్యాసాలలో విమాన వ్యతిరేక విన్యాసాలు, జలాంతర్గామి వ్యతిరేక చాలనాలూ కూడా జరిగినై ఇలా యీ దేశాల నౌకా శాఖలతో కలసి సంవత్సరం పొడుగునా విన్యాసాలు జరుపుతూనే వున్నాం.

నౌకాశాఖను సర్వతో ముఖమైన దిగా పెంపొందించటం మన ఆశయం. అందుచేత నౌకాబలంలో నౌకా విమాన ఉపశాఖను కూడా పెంపొందించుకోవటానికి ప్రయత్నించుతున్నాం.

నౌకావిమాన శాఖ

వచ్చేసంవత్సరంలో మన నౌకాశాఖ చరిత్రలో ఒక నూతనాధ్యాయం ప్రారంభమవుతుంది నౌకా బలంలో ఉపశాఖగా నౌకావిమానబలాన్ని కూడ స్థాపించుకుంటున్నాం కేవలం ఊహాలు గావుండే మన ఆశలను స్థూలరూపంలో చూచి ఆనందించగలం కొచిన్ లో మనకు యిప్పటికే నౌకావిమాన కేంద్రం యేర్పడివుంది. ఇక్కడినుంచి విమానాలను చాలనం చేయటానికి కావలసిన స్థానిక యేర్పాట్లన్నీ పూర్తి అయినై గత అయిదు సంవత్సరాలలో యిందుకు అవసరమైన శిక్షణపొంది, విమానచాలకులు తయారైయి సిద్ధంగావున్నారు. ఈ నౌకా విమానాలు, నౌకాశాఖవిమాన చోదకుల చేతనే నడుపబడుతూ మనం క్రాంతరాల మీద విహారం చేసే అనందసమయం ఒక్కకొలది నౌకాలలో నే కలగబోతున్నది నూతన సంవత్సరంతో, ప్రథమ విమాన నౌకావిమానదళం యేర్పడబోతోంది. ఈ ఉపశాఖ ఎప్పటికి అభివృద్ధికాగలదు అనేది మన ఆర్థిక పారిశ్రామిక స్తోమతులమీద ఆధారపడి వుంటుంది.

ప్రసిద్ధ వేదాంతి బర్ట్రాండ్ రసెల్ ఈ 80 వ ఏడిలో 53 సంవత్సరాల ముసలి పెళ్ళికూతురు మిస్ ఎడిత్ ఫిన్చ్‌ని వివాహం చేసుకున్నాడు.



నాకర్థం!

క్షణంలో మీకు చక్కని చిత్రము వస్తుంది!!

చిత్రాలు తీయుటకు

రెండు ప్రధాన సూత్రాలు

1. అగ్ఫా సింక్రో బాక్సును B2/8 అగ్ఫా బిసోపాన్ ISS రోలు పిలింతో నింపి, మీ మిత్రుల పోటోలు తీయండి. దాంతోపాటో తీయవలసిన మీ మిత్రుల సంఖ్య పెరుగుతుంది
2. అగ్ఫా బాక్సు ఫ్లాష్‌యానిట్‌తో సహజమైన వెలుగు యేలావున్నా అగ్ఫా పద్ధతితో పోటోలు తీయుటకునేర్చుకోండి.

అగ్ఫా సింక్రో-బాక్సు-ఫిల్టరుతో	రు. 27/-
పోర్ ట్రెయిట్ లెన్సు	రు. 4/8/-
అగ్ఫా బాక్సు ఫ్లాష్‌గన్	రు 13/-



Available at all Agfa Dealers

SOLE IMPORTERS CHOWGULE & CO. (HIND) LTD.
BOMBAY, NEW DELHI CALCUTTA MADRAS
AGG/28

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుగారు



ఆంధ్రరాష్ట్ర సిద్ధికై అమరణ దీక్ష వహించి అసువులనర్పించిన పూర్ణ పురుషుడు

నౌకావర్షిక మహోత్సవం

డిశంబర్ 20 వ తేదీ

నాయకుల సందేశములు

ఈ నౌకా వార్షిక మహోత్సవాన్ని పురస్కరించుకు, నౌకాశాఖ అధికారులకూ, తి దితర సైనికులకు నాశుభాకాంక్షలు అందజేస్తున్నాను. నౌకాశాఖలోని మీ రందరూ భారత నౌకాశాఖకు గల సత్సంప్రదాయాలను పరిరక్షించుకూ, శ్యాతా నిర్వహణలో అప్రమత్తులై వున్నందుకు దేశం మీపట కృతజ్ఞత తెలుపుతున్నది. భారతదేశం మీ యందు యెన్నో అభ్యుదయ కాంక్షలు పెట్టుకునివుంది ఈ శాఖ భవిష్యత్తులో యింకా యెంతో అభివృద్ధికి లోగలదనీ దేశ సౌభాగ్యానికి తోడ్పడగలదనీ ఆశించుతున్నాను

ప్రధానమంత్రి సందేశం

ఈ వార్షిక మహోత్సవతిరుణంలో నౌకాశాఖలోని మనవారందరికీ నా శుభాకాంక్షలు; ప్రస్తుతం మనకున్న నౌకాబలం చాలా చిన్నదే అయినా పరిమాణంకంటే ముఖ్యమైనది ప్రతిభ; ముఖ్యంగా ఆ శాఖలో పనిచేసేవారి పౌరుషం గణనీయం. నౌకాశాఖలోని అనేకమందితో నాకు పరిచయం కలిగింది. వారందరూ ప్రతిభా సంపన్నులని నాకు సంపూర్ణమైన విశ్వాసం కలిగింది. అందుచే వారు దేశరక్షణ బాధ్యతను నిర్వహించేవారేకాక, దేశానికి యెప్పుడు యే అవసరం కలిగినా మనోవాక్కాయ కర్మలా సర్వవిధాలా దేశసేవ చేయగల ప్రతిభావంతులని నేను నమ్ముతున్నాను. వారందరికీ నా శుభాకాంక్షలు అందజేస్తున్నాను.

రక్షణశాఖామంత్రి

మన నౌకాశాఖ క్రమాభివృద్ధిని, నేను చాలా గోజులుగా ఎంతో ఔత్సుక్యంతో గుర్తించుతూ వచ్చాను. ఇప్పుడు అధికార హోదాలో వుండి కూడా ఎంతో ఆనందించుతూ వున్నాను. దేశరక్షణ బాధ్యతను నిర్వర్తించగల కేవల సాయుధశక్తిగానే లేదు; వీరు భారత దేశ ప్రతినిధులు; నౌకాశాఖలోని వారికున్న ప్రత్యేక నౌకాశాఖంగా యుగుల మిమ్మల్ని అందర్నీ కలుసుకునే అవకాశం నాకు లభించింది. భాగ్యతీలను నిర్వర్తించుతున్న సమయాలలోనూ, ఆటపాటల వేళలలోనూ కూడా, మీ చురుకుతనాన్ని గమనించి చాలా ఆనందించాను. ఇతర దేశాలకు వెళ్లినప్పుడు వీరు ఆయా దేశాల పెద్ద మనుషులనుంచి అభినందనలు బడయగల్గినందుకు నేను ఎంతో ఆనందించుతున్నాను. ఆయా దేశాల పెద్దమనుషులనుంచి నాకు అలాంటి అభినందన లేఖలు అనేకం అందినై నౌకాశాఖ యింకా యెంతో అభివృద్ధికావలసి వున్నది. కరిత సంవత్సరంలో కొంత ముందుకు సాగగలిగాం; కొచ్చిన్‌లో మన పాంకతికశిక్షణ కేంద్రనిర్మాణం త్వరితగతిని పాగుతోంది. జామ్‌నగర్‌లో నౌకాశాఖ విగ్నుత్ శిక్షణకేంద్రం పనిమొదలు పాగుతోంది. నౌకాశాఖలోని వివాహితులకు శాశ్వత గృహవసతులు నిర్మించటానికి బొంబాయిలో యేర్పాట్లు చేయబడుతున్నాయ్. ఇవి వచ్చేసంవత్సరానికి పూర్తి అవుతాయి. కేంద్రాలలో కూడా ఈ గృహవసతులు త్వరలో కల్పింపబడనున్నాయ్. శిక్షణసౌకర్యార్థం, మనం, క్రొత్తరకం డెస్ట్రాయర్లను మూడింటిని సేకరించగలిగాం; ఇవి వచ్చే సంవత్సరాంతంలోగా మనకు చేరికి వస్తవి. క్రీడారంగంలో కూడా నౌకాశాఖ ఎంతో ముందంజ చేయగలిగింది. ఈ సంవత్సరం అంతర్జాతీయ నౌకాశాఖల మధ్య జరిగిన ఫుట్‌బాల్ పందాలలో మన నౌకాశాఖ చాంపియన్‌షిప్పును పొందగలిగి ందుకు నేను ఎంతో గర్వపడుతున్నాను. మీరు గతంలో ఎంతో ప్రతిభాసంపన్నతను ప్రదర్శించారు కాని యింతటితో తృప్తిపడగూడదు. మీ కందరికీ శుభ సౌభాగ్యాలు లభించాయి.



ఝాన్సీ మహారాణి వీరగాథకు చిహ్నమైన ఝాన్సీకోటను, సర్వసేనాని జనరల్ కరియప్ప ఉత్తరువుల ప్రకారం, సైనికశాఖ యింజనీర్లూ, సైనికులు బాగుచేశారు. డిసెంబర్ 15 తేదీన కోట ఆవరణలో జనరల్ కరియప్ప ఎంజినీర్లను అభినందించుతున్న దృశ్యం.

గుజ్జనగూళ్ళు

పిచికలగూడు

రామూకి ఎనిమిదో ఏడు. రామూ చెల్లెలే ఉష రామూకన్న రెండేళ్ళు చిన్న. వాళ్లయింటి పెరటి గోడమీద పిచికలు రెండు ఒక గూడు కట్టుకున్నాయి. రామూ ఉష వాటితో ఆడుకుంటూంటే వారు వాళ్ళకు ఆ పిచ్చుకలజంటే అట బొమ్మలు. రామూ, ఉష పెరట్లో కూర్చుని చద్దన్నాలు తింటుంటే వాళ్ల కంచాల్లోంచి మెతుకులు ఏరుకుని తినేవి ఆ పిచ్చుకలు. ఆ పిల్లలకీ ఆ పక్షులకీ అంతే దగ్గరవు ఏర్పడింది. వాళ్ళ అమ్మ చూడకుండా యిన్ని బియ్యపుగింజలు, పప్పుబద్దలు తెచ్చి ఆ పిచ్చుకలకు వేస్తుంటేవాళ్ళు తెల్ల వారడం తరవాయి! రామూ, ఉషా ముఖాలు తోలిచేసి గోడమీద ఉన్న గూడుదగ్గరకు వచ్చి నిలబడతారు అక్కడ రెండు పిచ్చుకలు ఒకదాని ప్రక్కన మరొకటి కూర్చొని ఉండడం చూస్తారు. వాటిని చూసే పరికి రామూకీ, ఉషకీ పట్టలేని పంతోషం ఉట్టిపడుతుంది. పిచ్చుకలు వాటి పరిభాషలో ఏవో భావాల్ని ప్రకటిస్తూ వుంటే వాటిని అర్థం చేసుకుంటూన్నట్లుగా చెవులు రిక్కించి వింటూ తిమిని తామే మరచిపోతారు అమ్మ పిలిచేవరకూ అన్నం తినాలనే ధ్యాసం కూడా ఉండదు వాళ్ళకు.

ఒకసారి ఉన్నట్టుండి పిచ్చుకలు గుడ్లు పెట్టాయి ఆ గుడ్లకోసం అని ఇట్టిట్టే గూడుదగ్గరకి వచ్చిపోతుండేవి.

రామూకీ, ఉషకీ పిచ్చుకలని చూసినకొద్దీ అనేక అనుమానాలు బయలుదేరేవి. ఎన్ని గుడ్లుంటాయి? అవి ఎంతసేపు ఉంటాయి? గుడ్లలోంచి పిల్లలెలా బయటికి వస్తాయి? అవి గూటిని గోడమీద ఎందుకు కట్టాలికి? ఇవీ వాళ్ళ అనుమానాలు.

పాపం! వాళ్ళ ప్రశ్నలకి జవాబు చెప్పేవా రెవరు? అమ్మ ఎప్పుడూ ఏదో పనిలో మునిగి ఉంటుంది. నాన్నగారు ఎప్పుడూ ఏదో పుస్తకం తిరగేస్తూనే ఉంటారు. పిల్లి అనుమానాల్ని తీర్చే దెవరు? ఇద్దరూ వాళ్ళల్లో వాళ్ళే సమాధాన పరచుకుంటూండేవాళ్లు.

ఉష: అన్నయ్యా! గుడ్లలో వచ్చిన పిల్లలు ఎగురుతాయిరా?

రాము:-ఏయి! పిచ్చీ! మొదట రెక్కలు మొలుస్తాయి. రెక్కలులేంద అవెలా ఎగరగలవు?

ఉష:-పాపం! పిచికలు పిల్లల కేమి పెడతాయిరా. అవికూడా పాలుపడతాయేమిటిరా?

రామూ -అబ్బే! వాటికి పాలుండవు అని గింజలు ఏరుకునివచ్చి నోటితో బాగానమిలితే ఒకరకమైన తాలతయారవుతాయి ఆ పాలు పిల్లల నోళ్ళల్లో పోస్తాయి

యిలాగే రామూ, ఉషా రోజూ ఏవేవో చర్చించుకొనేవాళ్లు. వాళ్ళకు కూడావిడి జాస్తి తొందర ఎక్కువ. గుడ్లుపెట్టి ఒక రోజు గడిచింది రెండు రోజులు గడిచాయి. మూడవ రోజువచ్చింది. రామూ, ఉషా యింక ఆగలేకపోయారు. వాళ్లతొందర రోజు రోజుకీ ఎక్కువైపోతోంది. అంచనా వేశారు ఈపాటికి గుడ్లలోంచి పిల్లలు బయటికి రావచ్చునని. గుడ్లుపెట్టి మూడు రోజులు అయింది కాని అమూరురోజులే రామూకీ, ఉషకీ మూడుయుగాల్లాగా గడిచాయి వాళ్ళకు అనుమానంఒకటి కలిగింది ఒక చేవిటి! రోజుకి లక్షతొంభై తొమ్మిది అనుమానాలు! ఆపిచ్చుకలు ఎన్ని గింజలని తెచ్చుకుంటాయో అన్ని గింజలు వాటికక్కడ దొరుకుతాయి? పిచికపిల్లలు 'లొంయి'; 'కుంయి' మని చచ్చిపోవలసిందే వాళ్ళ యిదీ వాళ్ళ అనుమానం!

ఇలాగని అనుకుని వాళ్ళు ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. పాపం! అని చచ్చిపోతాయి అన్న ఆలోచన కలిగి పరికి వాళ్ళకు జాలి, భయం పెనవేసుకు వచ్చాయి. కాని యీకష్టాన్ని గట్టెక్కించడం ఎలాగ? చివరికి అన్నాచెల్లెలు ఏదోఒకటి చేసేద్దామనే నిశ్చయానికి వచ్చేశారు. ఏం చెయ్యాలో కూడా ఆలోచన ప్రారంభించారు.

ఉష.-అన్నయ్యా! ఓపని చేద్దాం గూడు ఆగోడమీద కొంచెం బియ్యపుగింజలు పోస్తే పిచికలు గింజలకోసం ఎక్కడికీ కళ్ళక్కరలేదురా.

రాము:- కళ్ళక్కరలేదు. గూడుదగ్గరికి గింజలు దొరుకుతే ఎక్కడికో ఎందుకు వెడతాయి? ఒక పళ్లెంలో నీరుకూడా పోసి పెడితే సరిపోతుంది.

ఉష.- ఆ గోడమీద పిల్లలకి ఎండ తగులుతోందిరా!

రామూ ఆ విషయం యింతవరకూ ఆలోచించనే లేదు.

రామూ :- అవునేవ్. ఎండ తగులుతోంది. గూడుకి కప్పువెయ్యడం ఏలాగ?

ఈ విషయంమీద అన్నా, చెల్లెల మధ్య ఒక రాద్ధాంతం జరిగింది. ఆఖరికి ఒక గుడ్డకప్పు వేద్దామనే నిశ్చయానికి వచ్చారు నిర్ణయప్రకారం అన్నా చెల్లెలూ పనిలో నిమగ్నులయారు. కాముక్కర్లు పడకుండా రామూ పళ్లెం పట్టుకొచ్చాడు. ఇంక కప్పు వెయ్యడానికి గుడ్డ లభ్యమైతే పట్టుకు కప్పు ఎలాగ వెయ్యాలే? దానికి ఒక కర్ర పాతాలి. దానిమీద గుడ్డని కప్పాలి. ఇదంతా ఎలా జరుగుతుంది? వాళ్లకు తెంగ పట్టుకుంది.

మళ్ళీ "అన్నా-చెల్లెలు" కమిటీ సమావేశమయింది ఇద్దరూ సలహాలు, ప్రశ్నలు, ప్రణాళికలు తయారుచేసి చివరకో నిర్ణయానికి వచ్చారు.

రాము: మాదుఉపా! పెంట పాళీ పోసుకుని నీవారేకు మూతిపట్టుకుని.

అన్నగారిఆజ్ఞ లేకపోతే ఏపని విమానంమోతే! తీసుకువచ్చిందిదబ్బామూత. అమూతికి ఓయూల చిల్లుపడింది.

ఉష. ఏరా! అన్నయ్యా! తన కన్నులోంచి ఎండలోపలికివస్తేపిచికపిల్లలకి బాధగా ఉండదుట్రామరి!

రాము: ఏం ఫరవాలేదు. ఆకన్నాన్ని పూజేద్దాం. కాగితం ముక్క చుట్టబెట్టి ఆ కన్నంలో దూర్చేస్తే సరిపోతుంది.

ఎలాగోలాగ కావలసిన సామగ్రి లోకయింది. దగ్గరేఉన్న పన్నజాజి పందిరిలో ఉన్నకర్రలో చిన్నముక్క విరిచి, పాతిదానిమీద డబ్బామూత బోర్లించారు.

రాము:- ఉషా! చూడు, గూడుమీద మూతిని యిలా అడ్డు పెట్టేస్తాను.

ఉష.- అన్నయ్యా! బలే బలే!! అలా చేస్తే ఎండ అసలు లోపలికి పోదు.

ఇంతలో మధ్యాహ్న మయింది. అమ్మ పిలుపు వినబడింది. రాము, ఉష - యిద్దరూ వెళ్ళారు. కాళ్లూ చేతులు కడుక్కుని అన్నం తిన్నాడు. బయట చాలా ఎండగా ఉంది అమ్మ వాళ్ళిద్దర్నీ పడుకోబెట్టి తాను కూడా నడుం వాల్చింది. రామూకీ, ఉషకీ నిద్ర పట్టుంది! అటేచాయ కొంత సేపు నిద్రపోతున్నట్లుగా అమ్మకి నిద్ర పట్టగానే, బామ్మ గుర్రు పడుతోందనగానే అక్కడనుంచి మెల్లిగా పిల్లి అడుగులు వేసుకుంటూ పిచికగూడు వేపు వారి తీశారు.

గూడు ఎత్తుగా ఉంది ఇద్దరూ కూడా చిన్నవాళ్ళే ఎలాగుప అందుతుంది? రామూ ఒక చిన్న బల్ల తీసుకుని వచ్చాడు దానిమీద నుంచుని చూశాడు గూడు అందుతూందే మో అని. కాని పాపిక పారలేదు. గూడు యింకా ఎత్తుగానే ఉంది ఇటూ అటూ తెగచూశాడు. ఏదైనా వస్తువు దొరుకుతుందేమో బల్ల మీద పేస్తేగూడుఅందుతుందిగదా అని. ఉషమాతేదగ్గర కొన్ని యిటుకలు ఉం

(6 వ పేజీ చూడుడు)

ప్రశస్తమైన రాజపరిమళము

మైసూరు చందన తైలము ప్రపంచములో శ్రేష్ఠతమ ప్రమాణమని అంగీకరింపబడినది.

మైసూరు ప్రభుత్వపు సీలు, లేబిల్ కలిగియున్న అసలు కంపెనియిచ్చినవే మీరు పొందగలుగునట్లు తగు జాగ్రత్త తీసికొనుడు.

అనుమతి పొందిన ఏజంట్లద్వారాగాని, లేక ఫ్యాక్టరీ ద్వారాగాని మీ పట్టియిలకు ఆర్డర్లు యివ్వండి.

గవర్నమెంటు సాండల్‌వుడ్ ఆయిల్ ఫ్యాక్టరీ,
మైసూరు

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్.

స్థాపితము : 1923.

హెడ్ ఆఫీసు : మచిలీపట్నం.

సీజను డిపాజిట్లు.

మా బ్యాంకు యొక్క అన్ని బ్రాంచీలయందును సీజను డిపాజిట్లు అంగీకరింపబడును.

డిపాజిట్లు యీ దిగువ సుదహరించిన వడ్డీ రేట్లకు 4 నుండి 8 మాసముల పరిమితికి తీసుకొనబడును.

1- రు. 100/-లు, అపై మొత్తములకు, నూటికి పంకికు రు. 3-0-0 ల చొప్పున.

2 రు 5,000/-లు, అపై మొత్తములకు, నూటికి పంకికును. 3-4-0 ల చొప్పున.

3 రు. 10,000/-లు, అపై మొత్తములకు, నూటికి పంకికు రు. 3-8-0 ల చొప్పున.

పదరు డిపాజిట్లు 31-8-1958 లేదీ తరువాత యుండరాదు.

ఏలేశ్వరపు రామచంద్రమూర్తి,
ఎం. ఏ., బి. ఎల్. ఐ. బి.,
1-12-1952. జనరల్ మానేజరు.

ఈందిపాకం, అమరాకం, కొంపోయి, కడుపొప్పు, తుందపొట్టలందరి స్థితులకును పొందదగిన వేడి ఔషధ బార్లీవాటర్ తక్కువ పొట్టలవారికి, ఊరక కొంచెంగా ఉపయోగించుకొనుటకు, అత్యుపకరి అజీర్తిగల రక్తప్రసాదిని, క్రొవ్వు తగ్గుచూపాలని, అధిక్యపెట్టుటకు తక్కువ పేరింట పెట్టుటకు కలిగిన ఏకైక మాత్ర. ఇది పంచదారకు బదులుగా, తీపికొరకు, తీపి అవసరమైనవారికి తీపి కలిగి ఉన్నది.

డాల్సిన్

ఇండియాలో తయారు చేయబడినది

Trade Mark registered in India
Patent (India) 30031 1948

ఇప్పుడు ఇండియాలో పెద్ద పెట్టెలు పట్టను, క్లోరోఫాం తొలగిన తర్వాత
NAS 589

డాల్సిన్ లిమిటెడ్
(తమదారో స్థాపింపబడినది).
(మెంబర్ల వార్షిక పరిమితమైనది)

పాలసుగంధ లేహ్యం

సర్వ మేహములు మేహపొడిలు, మచ్చలు, కురుపులు, దర్మవ్యాధులు కుష్ఠు, మల బద్ధకము, కీళ్లనొప్పులు మొదలగు వ్యాధులను అరికట్టుటలో అద్భుతమైనది 2 డబ్బీలు వాలును. 20 తులముల డబ్బీ రు. 2-0-0 పోస్టేజి ప్రత్యేకము.

పి.సి.ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం. పెరిదేపి. (నెల్లూరు జిల్లా.)

గనోక్వెస్
అన్ని సెగలకు గంటలలోగుణము
ఈశ్వరవార్ శిరోజమాత్ర

GIFTS FOR NEW YEAR

Alaram Time Pice Gtd 10Yrs
Each Watch Gtd 5 Yrs

3" Dial Germany	16/-
3" Dial „ Radium	18/-
4½" Dial English	19/-
5" Dial English Supr	21/-
Superior Pocket Watch	10/-
Pocket Watch Radium	12/-

No N53 6¾" Size

5 Jewels Rolled gold	30/-
15 Jewels Rolled gold	37/-
15 Jewels 10 Microns	42/-

No. N54 8¾" Size Waterproof

15 Jewels R/gold flat	33/-
15 Jewels Waterproof	42/-
15 „ Waterproof lever	45/-
17 „ waterproof lever	55/-

No. N55 Size 13

Non jewels with second	16/-
Non „ Centre second	18/-

No. N56 Size 6¾

5 Jewels Chrome Case	19/-
5 Jewels Rolled gold	22/-

Postage free on two Watches.

PIONEER WATCH CO
POST BOX NO 11428, CALCUTTA

పొగాకు తోటల తెగులు

ఇంజక్షనులద్వారా నివారణ

శ్రీ ముక్తేవి వెంకటచలపతిరావు

ఈ సంవత్సరం కృష్ణాజిల్లా మెరక భూములలో వేసే నాటు పొగాకుకు "బుడ్డ" తెగులు అనే వ్యాధివల్ల పొగతోటలకు తీరని నష్టము కలిగినది. యీ తెగులు లోగడ అప్పుడప్పుడు స్వల్పముగా వచ్చి తోటలమీద పలుచగా అక్కడక్కడ మొక్కలు మాత్రం చచ్చిపోవుట కలుగుచుండెడిది. యీ సంవత్సరం వాటు మళ్లలో ప్రతి మొక్కకు వచ్చినందున తెగులు తిరిలిన మొక్క తోటలు వేయుటవల్ల తోటలు అన్నియు చరిపోవుచున్నవి. మొక్క 1 కి 16 ఆకులు వేయును. ఆకు 1 కి 0-1-0 కిమ్మతు చొప్పున మొక్క 1-0-0 ఖరీదు కొనల మొక్కలు చరిపోవుట చూచి రైతులు విపరీతధయము చెందుచున్నారు.

"బుడ్డ" తెగులు అనే వ్యాధి పొగ మొక్కలకు వాటు మళ్లలో నాల్గవ ఆకు వేసిన తరువాణములో లేక నూటు మళ్లమీదను, రాత్రిపూట రెక్కల పురుగులు వచ్చి గ్రుడ్లు పెట్టును. తదుపరి మార్యరస్మికి ఆ గ్రుడ్లు పిల్లతైమొక్క యొక్క కొండములోనికి ప్రవేశించుచున్నవి. పురుగు ప్రవేశించిన 3 వ వారమునకు వారుమడి గ్రాత్త ఆకు తొడుగుట ఆగిపోవును. అప్పుడు రైతు ఆ మొక్కను పీకిచూడగా పురుగు ప్రవేశించినచోట మెత్తగాను లావుగాను, బోదకాలువాని మాదిరిగా కనుపడగలదు. అందుకు చేయునది ఏమీ లేనందున గాలిపాటు సరిలేనందువల్ల కలిగినది అని ఎంచుకొనుచున్నారు.

వాటుమళ్లకు పూర్వమునుంచి మళ్లమీద యీతెగుళ కప్పు వేయు అలవాటు కలదు. ఇదిచాలా మంచిపద్ధతి. వాటుమళ్లమీదనూ, నూటు మళ్లమీదను గట్టి పందిళ్లు భూమికి అర్ధగజం ఎత్తున గట్టిపుల్లలతో పందిళ్ళు వేసి వాటిపైన రాత్రిపూట యీతెగులు పలుచగా కప్పుట, ఉదయం నీరు జల్లేముందు పందిరి పైన వేసే 4 లేక 5 చాపలకు పదరు ఆకులను పోగుచేసిన ఎడల పగలు సూర్యరశ్మికి మొక్కలు బాగుండును. రాత్రి పూట ఆకులు కప్పుటవల్ల తెగులునుండి ఒకవిధముగా తప్పించుకోవచ్చును. అయితే ఇంతశ్రద్ధ తీసుకొనకయే ప్రతిసంవత్సరం తోటలు బాగుండుట లేదా అనే అనుమానం కలుగవచ్చును. యీ సంవత్సర కాలమానం యీ పురుగు విపరీతముగా పుట్టబడిన ప్రతిగుడ్డు సూక్ష్మజీవియై బ్రతుకుట కలిగినది. ఎందుకనగా వర్షాలు తక్కువ. మంచులు లేనందువల్లనూ, యీ పురుగు గ్రుడ్డుగా యున్న దశలో పెద్ద వర్షముగాని, విపరీతమంచుగాని పట్టియున్నయెడల అవిఅన్నియు చనిపోవుట కలిగేది. విపరీత ఎండలువల్ల చీడలుఎక్కువైనవి. గాలిపాటుకు యీ పురుగు చచ్చుట నేడు రైతులకు అనుభవమున్నది. అయితే పైరుగాలి యింతవరకూ పర్యవసానముగా పీచుట లేదు. యీ తెగులు పొగతోటలకుతీయబడే దుమ్మదోయి అనే ప్రధమదోయిలో ప్రతిమొక్క, పరికి పరకూ రిగా 3 తడవులు జల్లినాను యీఅగ్రిసైడ్ అనేమందు మెరపతోటలు చిట్టాపువ్యాధికి, కాచేకి, వ్యవసాయ డిపార్టుమెంటువారు రైతులకు దాని ఉపయోగం విపరీతముగా చెల్లడించియున్నారు. పైమందులు రెండూ 7 తడవులు స్ప్రే చేయుటవల్ల మూటాటుగ్లు మిగతా వాటికంటె బుడ్డ తెగులు చాలా తక్కువగానే కనిపించినవి. అయినప్పటికీ యీ పురుగు ఆకేడకళలలో యీ సంవత్సర కాలమానంబట్టి వృద్ధి అగుటచే తోటలో వేసిన మొక్కలపు కూడా తిరిగి తెగులువచ్చి, కొండములాపుబారుట, ఆకులు వడిలిపోవుట కలిగినది. అంతట నేను మిగతా రైతులు చేసేమాదిరిగా, లావుగా యున్న బుడ్డ మొక్కదగ్గరకు వెళ్లి చూదితే మొక్కనుచీల్చి "అగ్రిసైడ్" లోపలను లో దూదిముంచి పుండుపురాసిన మాదిరిగా రోజులు ప్రతినిత్యమూ చేసినాను. అట్లు చేయగా మొక్కకు బుడ్డ చీల్చినచోట కొంచం బలం తిగ్గినది కాని మొక్క వ్యాధిపోయి చాలా బాగా పెరుగుట గ్రహించినాను. బాగద్ద యింజక్షను చేసే రికార్డు సిరింజి 5. c. c. ది ఒకటిగలదు. నేను పదరు సిరింజితో అగ్రిసైడ్ అనేమందు లోపలను సిరింజితో తీసి సిరింజియొక్క బాణీక్ అనగా దానిముక్కను పొగ మొక్కయొక్క "బుడ్డ" ప్రదేశములో పొడిచిమందు ఎక్కించుట అందులో పున్న చిన్నపురుగులు ఆ మొక్కకు అవి యేర్పాటు చేసుకొని యున్న సహజజెజ్జులలో నుంచి బయట పడుట ప్రారంభించినవి. పురుగుపోవుటచే మొక్కకు శ్రేయస్సు వచ్చినట్లగా వుంటూవున్నవి. యింజక్షను చేసిన మొక్కలు ఒక్కటి కూడా చచ్చిపోలేదు.

యీ విధముగా ఎకరములోయున్న 6 వేల మొక్కల ఒక్కరోజుకే చేయవలసరం లేదు. వడిలి చచ్చిపోవుటకు సిద్ధముగాయున్న మొక్కకు చేయుట ప్రారంభించి చేసినట్లయితే ఒకనాకరు వారంరోజులలో పూర్తిగా ప్రతిమొక్కకు యింజక్షను చేయగలడు. పొగతోటలలో పనులు చెత్తైన పనివాళ్లు యీ వ్యాధిగల మొక్కను బాగా గుర్తించగలరు. ఆ మొక్కకు పురుగు చేసిన జెజ్జము పరీక్ష చేసినఎడల కనుపడగలదు. వాపుగా యున్న భాగాలలో ఒకవైపుపొడిచి మరల మరొక వైపు ఆ ఇంజక్షను, వాజిల్‌తో పొడిచి మందు ఎక్కించినఎడల పురుగులు వెంటనే జెజ్జములనుండా బయటకు రాగలవు. ఈ యింజక్షను "బుడ్డ" అనే తెగులుకుగాక "తెల్ల తెగులు" (లేక) బొండాం తెగులు వచ్చి ఆకులు పాడిపోయి పెరుగుదల ఆగే వ్యాధికి కూడా మొక్కకు ఎగ్రిసైడ్ లేక గ్లుజరావ్ లోపలను యింజక్షన్ చేస్తే మొక్క తెల్లదవముపోయి పల్లటి ఆకులతో పెరుగుట స్వయముగా కొన్ని మొక్కలకు చేసి చూడగా బాగా వున్నవి. గాన దీనినికూడా ఉపయోగించి మీ అనుభవములను వెల్లడించవలెను.

వాటుమళ్ళలో బుడ్డవచ్చిన మొక్కలు తోటవేయుటకుముందుగా మొక్కలనుతీసి నీడను పెట్టుకొని వ్యాధిగల మొక్కకు కొద్దిగా మందు యింజక్షను చేసి తోటలో వేసిన, మొక్కఏమాత్రపు బ్రతికినకుండా బ్రతుకగలదు. ఆ మొక్కకు వ్యాధినివారణ మగుటచే బాగావుండును. యీ పద్ధతి చేయుటకు యీ సంవత్సరం ఎదటనూ మంచి వాటు లేనందువల్ల శ్రమ తీసుకొనవలసి వచ్చినది. ఒక సిరింజితో 4 గంటలు పనిచేస్తే వాటుమడిలోనుంచి పీకిన మొక్కలు వెయ్యింటికి ఒక నాకరు చేయగలడు యింజక్షను చేయుట వేది పొగ తోటపనులు చేత్తైన తెలివిగల ప్రతినాకరూ దీనిని చేయవచ్చును. ప్రత్యేక నిపుణుడువచ్చి చేసి పెట్టవలసిన అగత్యం కనుపించలేదు.

కొన్నిచోట్ల ముదురుగా వేసినపొగతోటలు రేక తెడికూడా వచ్చినవి. పదరు తోటలలోని పెద్ద మొక్కలకు అడుగున "బుడ్డ" వ్యాధివల్ల అడుగాకులు పైన పిలకలువచ్చి తెల్లగా మొద్దుబారి వుంటూవున్నవి. వాటిని విరిచిచూచిన పురుగులు కనపడగలవు. ఆ విధమైన పిలక విరచి దాని గాయములో పెడలో గ్లుజరాల్ అనేమందు కొంచం నీళ్లతోకలిపి ఆ చిక్కటి మందును పేడతోపిసికి పదరు మందు పేడను ఆకులువిరిచిన జెజ్జములలో పెట్టవలెను. వ్యాధి పదరు మొక్కకు పైకి ఎక్కలేక చెట్టు ముదిరిపోవుటచే అడుగుభాగములో వుండి గుల్ల చేయుట ప్రారంభించుచున్నది. యిట్టివిధముగా గుల్ల చేయబడిన మొక్కలు మొదట బలిమిలేక రేపు కొమ్మకొట్టు సమయములో చెట్టునిరిగి క్రింద పడిపోగలదు. అందువల్ల చీడ్లు చేసిన ప్రతి మొక్కనూ శుభ్రపరచి మందురాసి, మన్ను కప్పించవలెను. యీ పురుగు యొక్క జీవితపరిణామం తొమ్మిది వారములు. ప్రథమ గ్రుడ్డుదశ 3 వారములు అయినతరువాతి 6 వ వారము పురుగై మొక్కలో యున్న కాండమును గుల్లచేసి మొక్కను చంపుట ప్రారంభించును. యీ విధముగా 6 వారములు మొక్కలోనుంచి లేత భాగము తినుటకు పైకి తింటూవెళ్లుచూ ఒకచోట పెద్దజెజ్జమును తనకు ప్రాణవాయువు కావలసి యున్నందున ఎదరు జెజ్జము పూడిపోకుండా వుంచుతూ వుంటుంది. 6 వారములకు యీ తెల్లనిపురుగు ఎర్రబడి కదలకుండా ఆ జెజ్జము పమిపము లో సమాధిదశలో 8 వారములు వుండి రెక్కలువచ్చిన తదుపరి గాలిలోనికి ఎగిరిపోయి తిరుగా పిల్లలను పెట్టుతవి. యీ పురుగులకు ముఖ్యస్థానములు మామిడి టెంక, బెండ, బంక, వెలగ మొదలైన చెట్లమీదకు వెళ్లుచూ జీవయాత్రి చేయుచున్నవి. యీ పురుగులయొక్క జీవితాభివృద్ధి పైరు పొగాకు, బర్జీనియా పొగాకు, కంటె ఎక్కువగా నీటిపొగాకు, నీటిబంగాళదుంప మొదలైన చిప్పారం కనుపించుచున్నవి. బర్జీనియాపొగాకు వాటుమళ్ల మీద ప్రస్తుతం వున్నప్పటికి తోటలు వేసి బ్రతికిన తరువాతి యీ బుడ్డ అనే వ్యాధి అభివృద్ధిచెందక దానంతట అదే నశించిపోగలదు.

పొగాకు మొక్కలకు యింజక్షను చేయుటకు రికార్డు సిరింజి 10 సి. సి. ది. అయితే చాలాబాగుంటుంది. 5 సి. సి. ది అయితే ఒక్కొక్క మొక్కకు 2 తడవలు మందు తీసి ఎక్కించవలసి వస్తున్నది. 5 సి. సి. రికార్డు సిరింజి రు 5-8-0 ఖరీదుకు దొరకగలదు. అయితే, యుద్ధసమయంలో గ్లాసు దొరకక బెటరీపరీ పని విమిత్తం అల్ మెటల్ సిరింజిలు వస్తూఉండెడివి. అవి అయితే ఇంకా బాగా పని పోసుతోంది. పగులుతుందనే భయం ఉండదు. జపాన్ సిరింజిలు 2-12-0 ఖరీదు గలవి కాని దాని గాజు ముక్కకు 0-8-0 పెట్టి ఒక ఎడాప్టరును కొని కొంతమంది చేయుచున్నారు. దాని పని చురుకుగా సాగదు. ఇసుకగాజు చేరకలోనికి పోయి మందు ఇంజక్షను చేయుట కుదరదు. ఎడమ చేతితో ముక్కను పట్టుకుని కుడిచేతితో యింజక్షను యొక్క వాజికను మొక్కకు గట్టిగా పొడువవలసియున్నది. గాన జపాన్ గాజు సిరింజెలు చేతిలో నే పగిలి పోవుచున్నది గాన రికార్డు సిరింజికి వాజిక్. పిస్టన్, దాని పైమూతయీమూడు పనిముట్లు మెటల్‌తో చేయబడినవి గాన బాగా ఉపయోగపడుచున్నవి. చౌక ఖరీదుకు జపాన్ సిరింజాలుకొని మందు ఎక్కించుట కష్టముకలిగి నిరుత్సాహపడవద్దని ముఖ్యముగా కోరుచున్నాను. యీమందు ప్రయోగములో మందు నీళ్ళు చిందికళ్ళలోనికి పడుట సంభవించుచున్నది. యిందువల్ల కొంచెం మంటపెట్టునే గాని ప్రమాదం కనుపించలేదు. యిందునుగురించి వ్యవసాయ డిపార్టుమెంటువారు మనకందరకు కంటె తెలియచేయగలమని చెప్పినారు.

మొక్కలకు యింజక్షన్ చేసేమందు ఎగ్రిసైడ్ గాని గ్లూజరాల్ గాని కిర్సనాయిలు సీసాడు నీళ్లకు 2½ తులాల మందు ఉపయోగించగా డిపార్టుమెంటువారు రెండు సీసాల నీరుకు 1 ఔన్సుమందు చాలును అని సలహా యిచ్చుచున్నారు స్ట్రాంగుగా యిచ్చినను మొక్కచచ్చుట కనుపించలేదు. అయినప్పటికీ ఎలుగా ఉపయోగించుట యే మంచిది.

గ్రంథసమీక్ష

'ఋగ్వేదస్మార్త బ్రాహ్మణ' నిత్యకర్మాష్టకము

సస్వరాంధ్ర ప్రయోగం శ్రీ వెంపటి సుబ్రహ్మణ్య సోమయాజులగారు పుటలు 866. వెల రూ. 8-0-0 గ్రంథ పాప్తిస్థానం సుందర రామ్ అండ్ సన్సు తెనాలి, గుంటూరుజిల్లా.

"వేదో నిత్యమధీయతాం
తదుదితం కర్మస్వనుష్ఠీయతాం
తేషేశస్య విధీయతామపచితిః
కామ్యేమతి స్త్యజ్యతాం"
(శ్రీశంకరులు)

చిత్తశుద్ధిని తద్వారా మోక్షమును వాంఛించు బ్రాహ్మణులకు శ్రీ శంకర భగవత్పాదులు శాసించినట్లు వేదము అధ్యయనంచేసి వేదోదితకర్మల ఏనుష్ఠించి, కామ్యబుద్ధి విరహితత్వముతో ఆ కర్మలను ఈశ్వరపూజకై వినియోగించవలెను. బ్రాహ్మణజన్మ మెత్తిన ప్రతివాడు సంధ్యాస్నానము, జపము హోమము, దేవతాపూజనము, అతిథ్యము, వైశ్వదేవము అనుపట్కర్మల నాచరించవలెనని ధర్మశాస్త్రములు విధించుచున్నవి. బ్రహ్మయజ్ఞము, పితృతిర్పణము చేర్చిన యెడల ఈ కర్మలు 8 అగుచున్నవి.

ఇప్పుడు మా కౌర్యాలయమునకు వచ్చిన గ్రంథము ఈ బ్రాహ్మణ కర్మానుష్ఠానమునుగూర్చి సమగ్రంగా వివరించు గ్రంథము. ఉపోద్ఘాత ప్రకరణము, సంధ్యావందన ప్రకరణము, హోమప్రకరణము, బ్రహ్మయజ్ఞ ప్రకరణము, తర్పప్రకరణము, వైశ్వదేవ ప్రకరణము అతిథేయప్రకరణము అను ఎనిమిది ప్రకరణములు ఈ గ్రంథములో కలవు. ఉపోద్ఘాత ప్రకరణములో 48 బ్రాహ్మణ సంస్కారముల వివరణ, నిత్యకర్మాష్టక వివరణ, వేదవేదాంగ వివరణ, కొన్ని స్తోత్రములు కలవు. ఈ గ్రంథములో ముఖ్యముగా దేవతర్పణ ప్రకరణము ఎన్నదగినది శివకేశవ అంబికాగణపతి సూర్యాద్యష్ట దేవతల స్తోత్రములు, పురుషసూక్తము, మంత్రపుష్పము మున్నగునవి దీనిలో కలవు. ఒక్క ఋగ్వేదులకు మాత్రమే గాక అన్ని శాఖలవారికి ఈ గ్రంథము అత్యంతోపయుక్తముగా నుండగలదు. ఒక చిన్నవైదిక స్తోత్రసర్వస్వమని చెప్పదగిన ఈ గ్రంథము స్వధర్మనిరతులగు బ్రాహ్మణుల ఆదరణకు పాత్రమగునని ఆశించుచున్నాము.

కాళిదాస కృతకాళికాస్తుతి

తెలుగుతో సీతీసంస్కృతవాఖ్యఆంధ్ర ప్రతిపదార్థ వివరణ సహితము. కడయిత శ్రీముక్కవిల్లి అన్నప్పదీక్షితులు గారు. వెల రూ. 1-0-0. ప్రాప్తిస్థానము: శ్రీ హయగ్రీవ గ్రంథమాల, శ్రీ వేణుగోపాలస్వామి గుడిబద్ద రాజమహేంద్రవరము.

జగజ్జనియగు కాళికాదేవిని భక్తితో ఉపాసించి కాళిదాసు మహాకవి యయ్యెనని విదితమగుచున్నది. ఇందులో ఆశ్చర్య మేమున్నది? దేవి దయతో యిచ్చిన చనుబాలుతాగి తాను ప్రౌఢకవిశ్వేశులలో అగ్రగణ్యుడైనట్లు శ్రీ శంకరభగవత్పాదులవారు సౌందర్యలహరిలో చెప్పుచున్నారు బ్రహ్మజ్ఞానకీలకము, ఇహసుఖముల కీలకము సర్వమంగళ హస్తగతమైయున్నది. కాళికాదేవి బాలుకపై బీజాక్షరములు వ్రాసినప్పుడు ఆతనికి కవిత్వము మహాప్రవాహరూపమున ఉదయించి ఆమెను అత్యంత హృద్యమగు పదిశ్లోకములలో వినుతించెను. ఇదియే దేవీప్రణవశ్లోక అని ప్రసిద్ధి గాంచియున్నది. కాళిదాస రచిత దేవీస్తోత్రము 'శ్యామలా దండకము' ప్రసిద్ధిచేసి. శ్రీ దర్భాస్తుతి గూడ కాళిదాసరచనయే అని చెప్పుచున్నారు.

కవికుల గురువు పదసారవిందగళితమైన ప్రథమాక్షరమని చెప్పుచున్న ఈ ప్రణవశ్లోక స్తోత్రమునకు శ్రీ ముక్కవిల్లి అప్పన్నదీక్షితులు గారు సంస్కృతములో విపులమైన వ్యాఖ్యానమును, తెలుగులో అర్థమును, సంస్కృత వ్యాఖ్యానమునకు యించుమించు సమమైన తెలుగువ్యాఖ్యానమును వ్రాసియున్నారు. ఈ శ్లోకములు ప్రౌఢములను. శిబ్బభావాలం కారశోభితములును అయియుండుటచేత వ్యాఖ్యానము అవసరమగుచున్నది. ఈ వ్యాఖ్యానపద్ధతి, శోకప్రదర్శనము మున్నగు విషయములయందు నామూలం లిఖ్యలేకించిన్నా వపేక్షిత ముచ్యతే అను మల్లినాథ పండితుని శైలిస్మరణకు వచ్చుచున్నదని శ్రీదర్భా పర్వేశ్వర శాస్త్రిగారు చెప్పుచున్నమాటలో అతిశయోక్తియేమియూ లేదు. అర్థము తెలిసిన యెడల శ్లోకములు అత్యంత మనోహరములు మూర్తిమే గాక పారాయణ యోగ్యములు గూడనగుట చేత సంస్కృత శాస్త్రజ్ఞులు, తదితరులు ఈ గ్రంథమును చదివి కాళిదాసుభక్తిని, కవితా సారస్యమును చూరగొనెదరని ఆశించదగి యున్నది. ఈ శ్లోకములకు సంస్కృత వ్యాఖ్య, తెలుగు ప్రతిపదార్థ వ్యాఖ్యానములు లేని కొరతను వీరు తీర్చియున్నారు.

పిచికల గూడు

[3 వ పేజీ తరువాయి]

డడం చూసింది. అన్నాచెల్లెలు కలిసి ఆరుయిటుకలు మోసుకొచ్చారు. చిన్న బల్లమీద పేర్చారు. రామూ దానిమీద నుంచునిగూడుని పరీక్షించాడు. అందులో మూడు గ్రుడ్లున్నాయి.

ఉమ "అన్నయ్యా! ఎన్ని గుడ్లున్నాయిరా" అని కంగారుగా అడిగింది.

రాము:-మూడు!

కాని రామూ ఆ గూటిని చూసి ఆశ్చర్యపోతున్నాడు. అది అన్నిగూళ్ళల్లాగా లేదు. విచిత్రంగా ఉంది.

రాము:-చూడు. ఉషా! ఈ గ్రుడ్లు ముళ్ళమీద పడిఉన్నాయే...ఒసేవ! ముందునువ్వెళ్ళి పొగగుడ్డఒకటి తేవాలి. తెస్తే దానిమీద ముందు గ్రుడ్లని పెట్టాలి.

ఉమ లోపలికి పరుగెత్తింది. అన్నగారి పొగతీసుకుని ఒక పీలిక పట్రమరి చింపి తీసుకువచ్చింది. రాము ఆగుడ్డమీద మెత్తగా ఆ గ్రుడ్లని పెట్టాడు. ఉమ అగ్రుడ్లు ఎలాఉంటాయో ఒక్కసారి చూద్దామని ఉబలాటపడుతోంది. రామూ చూపెట్టడం లేదు. జాలిగా అడిగింది.

ఉమ : ఒకే అప్పా ఒక్క సారి జాక్కూడా చూపెట్టరా!

రాము : ఏయి పిచ్చీ! చూచిస్తానన్నానుగా. ముందు అమాంతాను పుల్లముక్కెను తీసుకురా. ఈ గ్రుడ్లమీద ఎండరాకుండ కప్పుపెస్తాను.

ఉమ మూత అందించి రామూ విహద్భరించింది మూతినిలపెట్టి నువ్వుక్రిందికి దిగిపో నేను పైకెక్కి చూస్తాను.

రాము : మూత ఎలా నిలపెట్టానో చూడు! అపుడు గాని పెళ్ళి ఒక పళ్ళెంలో నీళ్లు బియ్యంగింజలు తీసుకురా.

ఉమ గబగబ యింట్లో కెళ్ళి గుప్పెడుతో బియ్యం, పళ్లెంతో నీళ్లూ తీసికొనివచ్చింది. రామూగూడు దిగ్గిరి బియ్యం గింజలు నీళ్లూ పెట్టేసి కిందికి దిగిపోయాడు.

ఉమ చిందులు తొక్కుతోంది.

"ఏమిటే నీ గొడవ" రామూ ప్రశ్నించాడు.

"ఒక్కసారి నన్నుకూడా చూడనియ్యరా అన్న...య్యా" జాలిగా అడిగింది ఉమ.

రాము:-పడతాలే మొద్దూ!

ఉమ:-ఇంతదాకా తెను బల్ల పట్టుకుని ఉండలేదేమిటిరా! ఇప్పుడు నే నెక్కుతాను. నువ్వు బల్ల పట్టుకుని ఉండు. ఏం!

రాము:-ఉహూ! నేను నిన్నెక్కనివ్వను. జాలూ! నువ్వుగాని పడ్డావంటే అమ్మ నన్ను తంతుంది. దాన్ని బల్లెందుకెక్కించావ్ అని నన్ను తిట్టుతుంది. అలాగ ఉండనిద్దూ, అని దక్కగా ఉన్నాయ్ పిల్లలు బయటికి వచ్చాక పెంచుదాము.

అని వచ్చేప్పి రాము ఇటికలదతేల పాలకి చిన్నబల్ల తీసేశాడు. కాని ఉమకి యీ జవాబేమీ నచ్చలేదు. పాపం! ఏంచెయ్యగలదు? ఏడుస్తూ కూచుంది. అన్నతో ఏడుస్తూనే అనగలిగింది.

"నువ్వు నాకు గ్రుడ్డులు చూపెట్టలేదూ...ఊఁ—ఊఁ...ఉండు అమ్మతో చెబుతాను" అంటూ చిందులు తొక్కింది.

రాము:-అమ్మతో చెబితే మాడు ఏం తేస్తానో

ఉమ:- మరి నాకు గ్రుడ్లు చూపెట్టవంటేరా?

రాము:- ఆస్టూలు మీంచి పడితే పళ్లుపిరుగుతాయి.

ఉమ:. పిరుగుతే పిరుగుతాయి... ఉండు అమ్మతో చెప్తాను.

ఇలాగ అన్న-చెల్లెలు మధ్య గొడవ జరుగుతోంది. పిచ్చుకలు గ్రుడ్లదగ్గరకు వస్తున్నాయి, కాని మళ్ళీ ఎగిరి పోతున్నాయి. ఈపంగతి కని పెట్టి రామూ "ఉహూ! పదిపోదాం. మన మిక్కడి ఉంటే పిచికలు గూడు దగ్గరకు రావడానికి జడుస్తున్నాయి." అంటూ నే రామూ గదిలోపలు తెరిచాడు. ఇద్దరూ ఆడుగులు చప్పుడు చేసుకుంటూ యింట్లో ప్రవేశించారు. వాళ్ళ అమ్మ తలుపు చప్పుడు విని లేచి నుంగ్గా అన్నది. "నేనూ—మీతో ఏమని చెప్పాను. ఎండలో తిరగొద్దరా అని మొత్తుకుంటున్నానా లేదా. తలుపు పరుగు తీశారు అసలు?"

అసలు తలుపు తెరిచింది రామూ కాని యీపంగతి ఉమ చెప్పలేదు. రామూ భయంతో బణికిపోతున్నాడు. ఉమ కాని అమ్మతో చెప్పేసిందంటే చెబ్బలుతినడంతప్పదు. ఉమకి తను గ్రుడ్లుమూటెట్టాడు గనక! అందుచేత అమ్మతో చెప్పకుండా ఉంటుందని అన్న నమ్మకంలేదు రామూకి.

ఉమ అలా ఊరుకోవడానికి కారణం అన్న మీదుంటే ప్రేమాలేక ఆ తప్పులో తానుకూడా పాలుకూడిన మూలాన్నో తెలియలేదు. తల్లి యిద్దర్నీ వాలుగు కూకలేసింది. చెబ్బల వరకూ వెళ్లలేదు. అమ్మపెట్టినవి వాలుగూ తిని యిద్దరూ పడుకున్నారు. కునుకుపట్టింది కాస్సేపటికి. వాలుగుగంటలకి ఉమకి తెలివి వచ్చింది. తలుపు తెరచిఉంది.

ఒక్కపరుగుతో బయటికి వచ్చింది గూడుదగ్గరకు. వాళ్లు గూడుకి వేసిన కప్పులేదు. హఠాత్తుగా వెనక్కు తిరిగి చూసింది. గ్రుడ్లు క్రింద పడిపోయి ఉన్నాయ్ పరుగెత్తుకుంటూ గదిలోకి వచ్చింది. అన్నను లేపింది. "ఒరేయి గ్రుడ్లు క్రింద పడిపోయి ఉన్నాయి. పిల్లలు పైకెగిరి పోయాయి." అన్నది కంగారుగా. రామూ గాబరాగా లేచి పరుగెత్తుకుంటూ వెళ్ళాడు. గ్రుడ్లు తిరిగి పడిపోయిఉన్నాయి. వెలకేసి చూస్తూనే నిలబడ్డాడు. గ్రుడ్లు తిరిగి పడిపోయి ఉన్నాయి. రామూ ఖిన్నుఖం పాలిపోయింది.

ఉమ-అన్నయ్యా! పిల్లలు ఎక్కడికెగిరిపోయాయి.

రాము:-ఇంకెక్కడి పిల్లలు? గ్రుడ్లు పగిలిపోయాయి.

ఉమ-అవున్రా పిల్లలెక్కడికెగిరిపోయాయి.

రామూకి కోపం వచ్చింది. "నీకెత్తి మీదికి" అని ఊరుకున్నాడు. అన్నా చెల్లెలు చెబ్బలాటనిని తల్లివచ్చి గద్దించింది. "ఇక్కడ ఎండలో ఏం చేస్తున్నారురా" అని తల్లి కోపంతో. "మీరు గ్రుడ్లని కుట్టుకుని ఉంటారు" అంది.

ఉమ అనేసింది 'అమ్మా! అన్నయ్యే నన్నే...'అంటూ. కాని మనస్సులో రామూ అన్నమాట జ్ఞాపకానికి వచ్చింది. అమ్మతో చెప్తేతింతా నన్నాడు. కాని ఉమకి కూడా కోపంగా ఉంది. అన్న గ్రుడ్లెందుకు కుట్టుకోవాలి అని.

తల్లి రామూతో నీ తిరిగి అంది "ఏమ్మరా! గ్రుడ్లని ఎందుకు కుట్టుకున్నావ్"

రామూ ఏం జవాబు చెప్తాడు. పొద్దుగాలే పిల్లలూ నిలబడి ఉన్నాడు. తల్లి అడిగింది "నీకాగూడు ఎలా అందిందిరా" అని.

ఉమ.- అమ్మా! స్టూలుమీద యిటుకలు పేర్చి ఎక్కి అందుకున్నాడే"

రాము.- నువ్వు యిటికలు పడిపోకుండా పట్టుకుని ఉండలేదూ.

ఉమ : నువ్వు పట్టుకోనవలేదూ.

తల్లి ఏరా! యింతపెద్ద ఎడికి కూడా నీకు తెలియదూరా? "మనుష్యులు కుట్టుకున్న గ్రుడ్లని పక్షులుపొదగవని"

ఉమ : అమ్మా! అయితే పిచికలే గ్రుడ్లని క్రిందికితోశేశాయా?

తల్లి : మరేమిటి? రామూ! నీ అల్లరి వల్ల గూడు ప్రాణాలు పోయాయి. ఈ పాపం నీకు తగలదుట్రా!

రామూ ఏడుపుముఖం పెట్టి"అమ్మా! నేను ఈ గ్రుడ్లని పెచ్చనిచ్చిన పక్షిని ఎంతో జాగ్రత్తగా పెట్టాను" అన్నాడు జాలిగా.

తల్లికి నవ్వువచ్చింది. ఈ తప్పు చేసినందుకు రామూ మనస్సు చాలా రోజులవరకూ బాధపడుతూనే ఉంది. అప్పుడప్పుడు జ్ఞాపకమొచ్చి ఏడ్చేవాడు కూడా.

అప్పటినుంచి ఆ పిచికలు అక్కడికి రావడం మానేశాయి.

32 సంవత్సరముల అనుభవముగల
రెడ్డి అండ్ కో. (రజిస్టర్డ్)
సర్వమేహచర్మరోగనిపుణులు
కుష్ఠు, బొల్లి గ్యారంటీచికిత్స
కేసులకు ఉచితము